# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.18-08-2018.**

## హోంగార్డు వెల్ఫేర్ ఫండు నుండి హోంగార్డు కుటుంబాలకు ఆర్థిక సహాయం

గత కొంత కాలంగా విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించినా లేక పదవీవిరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం ఉండదు. దీని వలన మరణించిన లేద పదవీవిరమణ చేసిన హోంగార్డు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ కుటుంబాల వారు ఇబ్బందులు పడకుండా ఉండటానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఆ చనిపోయిన మరియు పదవీవిరమణ చేసిన వారి కుటుంబానికి అందించేందుకు గత కొంతకాలంగా హోంగార్డు అసోసియేషన్ ప్రయత్నిస్తోన్న విషయం విదితమే.

ఈ నేపథ్యంలో విజయవాడ నగరంలో 34 సంవత్సరాల పాటు వివిధ పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిర్వహించి ది.24.01.2018వ తేది పదవీవిరమణ పొందిన శ్రీ సి. హెచ్. బాలకృష్ణ (హెచ్.జి.451)కు, హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనంలో ఒక రోజు వేతనాన్ని రూ.3,94,100/- నగదు కలిగిన చెక్కును.

అదే విధంగా వివిద పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిర్వహించి చివరిగా గన్నవరం సబ్‌జైల్‌లో విధులు నిర్వహిస్తూ అనారోగ్యం కారణంగా ది.08.04.2018వ తేది మృతి చెందిన శ్రీమతి తాళ్ళూరి పద్మజా (డ్యూ.హెచ్.జి.1042)కు తన భర్త గారైన శ్రీ రాంబాబు గారికి హోంగార్డు వెల్‌ఫేర్ ఫండ్ నుండి రూ.15,000/- నగదు కలిగిన చెక్కును.

అదే విధంగా వివిద పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న శ్రీ దుర్గా రావు (హెచ్.జి.57)కు తన కుమార్తె వివాహం సందర్భంగా హోంగార్డు వెల్‌ఫేర్ ఫండ్ నుండి.రూ.5,000/- నగదు కలిగిన చెక్కునులను ది.18.08.2018వ తేది విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి చేతులు మీద అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ అదనపు పోలీస్ కమీషనర్ శ్రీ యోగానంద్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా అండ్ ఆర్డర్-1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, హోంగార్డు కమాండెంట్ శ్రీ పి.ప్రకాశరావు, హోంగార్డు ఏసిపి శ్రీ రామకృష్ణ, హోంగార్డు ఆర్.ఐ శ్రీమతి ఆర్.సిరీషా తదితరులు పాల్గొన్నారు.

-- xx --